అక్రమ నీటి ప్లాంట్లను సీజ్ చేయాలి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు





వాల్టా చట్టానికి వ్యతిరేకంగా బోర్లు వేసిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

మోతీనగర్: వాల్టా చట్టానికి వ్యతిరేకంగా బోర్లు వేసి వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి అక్రమంగా నీటిని సరిపడా చేస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. బుధవారం కూకట్‌పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ సర్దార్‌నగర్‌లో అక్రమంగా వెలిసిన వాటర్ ప్లాంట్లను బోర్లు వేసి అక్రమ నీటి సరఫరా చేస్తున్న ప్రాంతాలను ఆయన స్థానిక కార్పొరేటర్ సబిహా బేగంతో కలిసి పరిశీలించారు.

తహసీల్దార్‌కు విన్నవిస్తాను..

ఈ విషయంపై త్వరలో తహసీల్దార్ కార్యాలయంలో సంబంధిత అధికారులను కలిసి చర్యలు తీసుకోవాలని విన్నవిస్తామని తెలిపారు. ఆయా ప్రాంతంలలో మొత్తం సుమారు 200 బోర్ల వరకు వేశారని పేర్కొన్నారు. వీటిన్నిటిని వెంటనే తొలగించాలని సూచించారు. ఆరోపణలు వచ్చినప్పుడు మాత్రమే ఆయా శాఖల అధికారులు ఒకటి రెండు ప్లాంట్లను తొలగించి చేతులు దులుపుకుంటున్నారని విమర్శించారు.

◆ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ... అసలే వేసవి కాలం మండుటెండలో తాగడానికి సరిపోయినన్ని మంచినీరు అందక ప్రజలు అవస్థలు పడుతుంటే అక్రమంగా బోర్లు వేసి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయటం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్‌శాఖ అధికారులు మీటర్లు ఏర్పాటు చేయటంతో అక్రమంగా బోర్లు వేసి నీటి వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. దీనిని అడ్డుకోవాల్సిన తహసీల్దార్ కార్యాలయం అధికారులు, జీహెచ్‌ఎంసీ అధికారులు పట్టించుకోవడం లేదు. అక్రమంగా ప్లాంట్ ఏర్పాటు చేయటం వాటిని అరికట్టాల్సిన జీహెచ్‌ఎంసీ అధికారులు సైతం చూసీచూడనట్లుగా ఉంటున్నారు.

వాటర్ ట్యాంకర్లను సీజ్ చేయాలి...

◆ సర్దార్‌నగర్‌లోనే కాకుండా యూసుఫ్‌నగర్, రాజీవ్ గాంధీ నగర్, సున్నం చెరువు చుట్టు పక్కలా వందలాది బోర్లు అక్రమంగా వేసి అక్రమ నీటి వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు.

◆ సంబధిత అధికారుల పర్యవేక్షణ లోపంతోనే ఇలాంటి అక్రమ నీటి వ్యాపారాలు జోరుగా కొనసాగుతున్నాయని విమర్శించారు.

◆ ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అక్రమంగా వేసిన బోర్లను, ప్లాంట్లను సరఫరా చేస్తున్న ట్యాంకర్లను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.

సమష్టిగా పనిచేస్తే అక్రమ నీటి వ్యాపారాన్ని అడ్డుకోవచ్చు..

అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో సమష్టిగా పనిచేస్తే అక్రమ నీటి వ్యాపారాన్ని అడ్డుకోవచ్చని తెలిపారు. ఇప్పటికైనా జలమండలి రెవెన్యూ, జీహెచ్‌ఎంసీ ఇరిగేషన్ అధికారులు సమష్టిగా అక్రమంగా వెలిసిన బోర్లు, ప్లాంట్లపై దాడులు చేసి శాశ్వతంగా తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్, డివిజన్ అధ్యక్షుడు లింగాల ఐలయ్య, నాయకులు మహమ్మద్ అబ్దుల్ అమీద్, సయ్యద్ రియాజ్, అస్లాం, రఫీక్, నార్లపురం నాగరాజు, నర్సింలు, బొట్టు విష్ణు, తదితరులు పాల్గొన్నారు.



అక్రమ వాటర్ ప్లాంట్‌ను పరిశీలిస్తున్న పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, స్థానిక నాయకులు



అక్రమనీటి వ్యాపారానికి వాడుకుంటున్న సున్నం చెరువులోని నీరు

నీరు సరఫరాలో అంతరాయం కలగొద్దు

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



ఆల్విన్‌కాలనీ: ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మంచినీటి ఎద్దడి లేకుండా చూడాలని.. మంచినీటి సరఫరా వ్యవస్థలో అంతరాయం లేకుండా ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే ధ్యేయంగా జలమండలి అధికారులు పనిచేయాలని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. కొన్ని కాలనీల్లో తక్కువ ప్రెషర్‌తో నీరు వస్తోందన్నారు. కొన్నిచోట్ల నాలుగు రోజులు గడిచినా నీటి సరఫరా చేయడం లేదని పేర్కొన్నారు. కొన్ని కాలనీల్లో సరిపడా నీరు రావటం లేదని తెలిపారు. మంచినీరు సరఫరా లేక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను స్వీకరించి వెంటనే పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు.

'డీఈటీ' శిక్షణకు హైదరాబాదే అగ్రగామి

లక్డీకాపూల్: అంతర్జాతీయ విద్యా అవకాశాల కోసం ముఖ్యంగా యూఎస్ ఉచ్చరణకు డ్యుయోలింగ్ ఇంగ్లిష్ టెస్ట్(డీఈటీ) రాసే వారిలో దేశంలోనే హైదరాబాద్ అగ్రశ్రేణి నగరంగా నిలుస్తుందని డ్యుయోలింగో ఇంగ్లిష్ టెస్ట్ మార్కెట్ లీడర్(ఇండియా) తారా కపూర్ తెలిపారు. బుధవారం బంజారాహిల్స్‌లోని ఓ హోటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ... డీఈటీ పరీక్ష రాసే మొదటి 25 నగరాల్లో ఏడు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఉన్నాయన్నారు. వరంగల్, నెల్లూరు, ఖమ్మం ఈ జాబితాలో ఉన్నాయని చెప్పారు. ఉన్నత విద్య డైనమిక్ ల్యాండ్ స్కేప్‌లో ప్రావీణ్యత పరీక్ష తప్పనిసరన్నారు. ఇంగ్లిష్ అభ్యాసకులకు ఉన్నత విద్యలో ఉన్న అడ్డంకులను ।డ్యుయోలింగో ఇంగ్లిష్ టెస్ట్ తగ్గిస్తుందన్నారు. దీనిని సరళతరమైన ఆంగ్ల ప్రావీణ్యత పరీక్షగా పేర్కొన్నారు. దేశానికి ఇద్దరు రోహింగ్యా విద్యార్థులకు కెనడాలో విద్యార్థి వీసాలు మంజూరైనట్లు తెలిపారు. సమావేశంలో డీఈటీ స్ట్రాటజిక్ ఎంగేజ్‌మెంట్ హెడ్ ఎమ్మా మెక్‌లీవీ వీడర్, డీఈటీ డైరెక్టర్ లారా కౌబ్, విద్యార్థులు పాల్గొన్నారు.

మహనీయుల జయంతిని అధికారికంగా నిర్వహించాలి

లిబర్టీ: భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పబ్బతి శ్రీకృష్ణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిబంధన పేరుతో జయంతి ఉత్సవాలు జరపకుండా దళిత బహుజనుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయకూడదని ఆయన విన్నవించారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 5వ తేదీన బాబు జగ్జీవన్‌రామ్ జయంతి, ఏప్రిల్ 14వ తేదీన భారతరత్న డాక్టర్ అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని గుర్తు చేశారు.

మల్కాజ్‌గిరి బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డి

బాలానగర్: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బాలానగర్ డివిజన్ బీఆర్‌ఎస్ నాయకుల, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం బుధవారం బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మల్కాజ్‌గిరి బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రానున్న ఎంపీ ఎన్నికల్లో అందరు కలిసికట్టుగా పనిచేసి బాలానగర్ డివిజన్ నుంచి అత్యధికంగా మెజార్టీ అందించి కేసీఆర్‌కి బహుమతిగా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ బాలానగర్ డివిజన్ అధ్యక్షుడు దర్శనం శాకయ్య, ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఖాజా, సభ అధ్యక్షులు మందడి సుధాకర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ అనుబంధ కమిటిల నాయకులు, సభ్యులు, మహిళా విభాగం నాయకురాళ్లు, కాలనీ, బస్తీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తే నిరూపించాలి

బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు కొలన్ గోపాల్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కొలన్ గోపాల్‌రెడ్డి

భాగ్యనగర్‌కాలనీ: ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తే కొలన్ శ్రీనివాస్‌రెడ్డి నిరూపించాలని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు కొలన్ గోపాల్‌రెడ్డి సవాల్ విసిరారు. ప్రభుత్వ భూములను కబ్జా చేయటంలో దిట్ట కొలన్ శ్రీనివాస్‌రెడ్డి అని ఆరోపించారు. అలాంటి వ్యక్తి తనపై ఆరోపణలు చేయటం సిగ్గుచేటని విమర్శించారు. గతంలో సర్పంచ్‌గా ఉన్న హయాంలో నాలాలు, పార్కులను అమ్ముకున్నారని అనినారు. కొలన్ శ్రీనివాస్‌రెడ్డి అనే వ్యక్తికి ఎక్కడ భూమి లేదని... ప్రభుత్వ స్థలాలను అక్రమంగా కబ్జా చేసి విక్రయించటమే ఆయన పని అని తెలిపారు. సర్వే నం.233/10 నుంచి 14లో విల్లలు, అపార్టుమెంట్లు కడితే కూల్చివేశారని తెలిపారు. అప్పట్లో ఆయనపై కేసు కూడా నమోదయ్యిందన్నారు. గతంలో ప్రభుత్వ స్థలాలు కబ్జా చేస్తున్నాడని ఇక్కడున్న కొందరు నాయకులు హైకోర్టులో ఆధారాలతో సహా పిల్ వేశారని తెలిపారు.

◆ ఇటీవల 1400 గజాల్లో నిర్మాణం చేపడుతుండగా మున్సిపల్ అధికారులు మీటర్లు తొలగించగా, రెవెన్యూ అధికారులు బిల్డింగ్‌ను కూల్చివేశారని తెలిపారు. తన స్థాయి గురించి మాట్లాడేటప్పుడు తెలుసుకొని మాట్లాడాలని కోరారు. తన తండ్రి 20 ఏళ్ల పాటు సర్పంచ్‌గా పనిచేశారని, ప్రభుత్వ భూములను కబ్జా చేసేంత గత్యంతరం తనకు లేదన్నారు. జీవో 59 కింద కబ్జా చేసినట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధమన్నారు.

◆ సర్వే నెంబర్ 326లో ఎకరం స్థలంలో 2 వేల గజాలను 325 సర్వే నెంబర్‌వేసి విక్రయించాడని ఆరోపించారు. ఫేజ్ త్రీలో పార్కులను కబ్జా చేసి విక్రయించాడన్నారు. చెరువులో బిల్డింగులు కట్టి విక్రయించుకున్న ఘనత ఆయనకే దక్కుతుందని తెలిపారు. మల్లన్న గుడి కోసం వదిలిపెట్టిన గుడి స్థలం సైతం కబ్జా చేశాడని తెలిపారు.

◆ అప్పుడు ఉన్న ప్రభుత్వ ఎమ్మెల్యేల సహకారంతో ఎక్కడ ప్రభుత్వ స్థలం కనిపించినా కబ్జా చేయటమే ఆయన నైజమన్నారు. తాను కబ్జా చేసినట్లు నిరూపిస్తే ఎటువంటి ఎంక్వయిరీకైనా సిద్ధంగా ఉంటానని దమ్ముంటే నిరూపించాలని డిమాండ్ చేశారు.

నేడు అన్నదానం

మోతీనగర్: మూసాపేట, అల్లాపూర్ డివిజన్లలోని పలు ప్రాంతాల్లో షిరిడీ సాయి బాబా ఆలయంలో ప్రతి గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. మూసాపేట డివిజన్ పరిధిలోని పాండురంగనగర్‌లోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయం, అవంతినగర్ తోట మోతీనగర్ ప్రధాన రోడ్డులోని సాయి బాబా దేవాలయం, అల్లాపూర్ డివిజన్ శ్రీగణేష్‌నగర్‌లోని బాబా దేవాలయం, శ్రీవివేకానందనగర్‌లోని సాయిబాబా దేవాలయంలో అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

ఆర్థిక సాయం

ఆల్విన్‌కాలనీ: డివిజన్ పరిధిలోని ధరణినగర్‌లో నివసించే పాస్టర్ నాగభూషణం భార్య చంద్రకుమారి అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ బుధవారం ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం వారికి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు.

నేటి నుంచి శ్రీరామ కర్ణామృతం ప్రవచనం

మోతీనగర్: మోతీనగర్‌లోని శ్రీశృంగేరి శారద శంకరమఠంలో వాగ్దేవి వరపుత్ర, ప్రవచన విరించి బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మచే శ్రీరామ కర్ణామృతం ప్రవచనం ఉంటుంది. ఈ ప్రవచనం 4 నుంచి 6వ తేదీ వరకు సాయంత్రం 6 నుంచి 8గంటల వరకు ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు.



ఇకపై ఆల్విన్‌కాలనీ డివిజన్ అభివృద్ధి బాధ్యత నాదే..

- డివిజన్ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ
- డివిజన్ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని వెల్లడి

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులతో బుధవారం ఎమ్మెల్యే నివాసంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావులతో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ... ఆల్విన్‌కాలనీ డివిజన్ ప్రజలను, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. కార్పొరేటర్ పోయినంత మాత్రాన ఒరిగేది ఏమీ లేదన్నారు. ఆయన స్వార్థం కోసం, కుటుంబ స్వార్థం కోసం, స్వలాభం కోసమే పార్టీ మారాడు తప్ప మరొకటి లేదని పేర్కొన్నారు.

◆ ఆల్విన్‌కాలనీ డివిజన్ బాధ్యత తనదేనని తెలిపారు. ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని, ఏ చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానన్నారు. ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో 90 శాతం పనులు పూర్తి అయ్యాయని డివిజన్ ప్రజలందరికీ తెలుసన్నారు. ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు.

◆ సర్వే నెంబర్ 336 ప్రభుత్వ భూమిలో జరుగుతున్న కబ్జాలపై కలెక్టర్‌కు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు. కబ్జా చెరలో ఉన్న ప్రభుత్వ భూమికి విముక్తి కలిగించి పరిరక్షిస్తామని తెలిపారు. ఆల్విన్‌కాలనీ బస్‌స్టాండ్ స్థలం కబ్జాకు గురి కాకుండా చూస్తానని హామీ ఇచ్చారు. కబ్జాలను కట్టడి చేస్తానని తెలిపారు.

◆ ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ధరణినగర్ ముంపు సమస్యను శాశ్వతంగా పరిష్కరించానని పేర్కొన్నారు. ఒకప్పుడు వానొస్తే ధరణినగర్ మునిగి పోయేదన్నారు. నాలాకి రిటైనింగ్ వాల్ నిర్మించామని తెలిపారు. కాలనీ వరద ముంపుకు గురి కాకుండా శాశ్వత పరిష్కారం చేసి చూపించామని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, కాలనీ అసోసియేషన్ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఇఫ్తార్



మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ ఇచ్చిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు

మూసాపేట: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ముస్లింలకు మూసాపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ బుధవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. తన నివాసం వద్ద ముస్లింలు పండ్లు, పలహారాలు స్వీకరించారు. అనంతరం శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ... రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మైనార్టీ అధ్యక్షుడు గౌసుద్దీన్, సాదిఖ్, దస్తగిరి, అక్బర్, రషీద్, వాహిద్, సలీం పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

1.8 కేజీల గంజాయి స్వాధీనం

మోతీనగర్: గంజాయిని విక్రయిస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసిన సంఘటన అల్లాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. అల్లాపూర్ ఇన్‌స్పెక్టర్ సామల వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తిల్కా కేవత్ బతుకుదెరువు కోసం బీహార్ నుంచి హైదరాబాద్‌కి వచ్చిన యూసుఫ్‌నగర్‌లో నివాసముంటున్నాడు. మేస్త్రీగా పనిచేయగా వచ్చే డబ్బులు సరిపోకపోవటంతో బిహార్ నుంచి తక్కువ ధరకు గంజాయి తెచ్చి బోరబండ రైల్వే స్టేషన్ వద్ద విక్రయిస్తున్నాడు. మంగళవారం కేవత్ బ్యాగులో ఎవరికి అనుమానం రాకుండా గంజాయిని తీసుకొస్తుండగా రెడీమిక్స్ ప్లాంట్ ముందు రోడ్డుపై పోలీసులు అతడిని ఆపి బ్యాగ్ చెక్ చేయగా గంజాయి దొరికింది. వెంటనే కేవత్‌ను అదుపులోకి తీసుకొని విచారించి జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు. ఇతడి వద్ద నుంచి 1.8 కేజీల గంజాయి, ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

మల్కాజ్‌గిరిలో ఈటల రాజేందర్ విజయం ఖాయం

- బీజేపీ సన్నాహక సమావేశంలో మాధవరం కాంతారావు
- ఎన్‌కేఎన్‌ఆర్ గార్డెన్స్‌లో 5న విస్తృత స్థాయి సమావేశం

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఈనెల 5వ తేదీన నిర్వహిస్తున్న పోలింగ్ బూత్ విస్తృత స్థాయి సమావేశానికి సంబంధించిన సన్నాహక సమావేశం కూకట్‌పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్‌రావు ఆధ్వర్యంలో బుధవారం బీజేపీ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్‌పల్లి అసెంబ్లీ బీజేపీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు, విశేష అతిథిగా మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ హాజరయ్యారు.

◆ ఈ సందర్భంగా మాధవరం కాంతారావు మాట్లాడుతూ... 'దేశంలో మరోసారి మోదీ సర్కార్.. ఈసారి మల్కాజ్‌గిరిలో ఈటల రాజేందర్'గెలుపు ఖాయమని అన్నారు. గెలుపే లక్ష్యంగా బూత్ స్థాయి నుంచి ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలన్నారు. వీలైనంత త్వరగా బూత్ కమిటీలను పూర్తి చేసి ఎన్నికల ప్రచారంలో వేగాన్ని పెంచాలని సూచించారు.


◆ ఈనెల 5న కూకట్‌పల్లి ఎన్‌కేఎన్‌ఆర్ గార్డెన్స్‌లో చేపట్టనున్న పోలింగ్ బూత్ విస్తృత స్థాయి సమావేశానికి ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశం విజయవంతం చేసేలా డివిజన్ కమిటీ సభ్యులు, శక్తి కేంద్రం ఇన్‌చార్జ్‌లు పని విభజన చేసుకొని పెద్ద ఎత్తున జన సమీకరణతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, బీజేవైఎం శ్రేణులు, మహిళా బీజేపీ శ్రేణులు, డివిజన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, శక్తి కేంద్రం ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న శ్రీకర్‌రావు, మాధవరం కాంతారావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు

సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



నియోజకవర్గంలో ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు



అంజయ్యనగర్‌లో దొడ్డి కొమురయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

ఓల్డ్‌బోయిన్‌పల్లి: రజాకార్లు, దోపిడీదారులు, పెత్తందారులు చేసిన దౌర్జన్యాలు, మానభంగాలు, హత్యా రాజకీయాలకు వ్యతిరేకంగా దొడ్డి కొమురయ్య పోరాడిన తీరు అమోఘమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాల్కాజ్‌గిరి బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కొనియాడారు. బుధవారం ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ అంజయ్యనగర్‌లోని దొడ్డి కొమురయ్య విగ్రహం వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

◆ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని గుర్తు చేశారు. దొడ్డి కొమురయ్య పోరాట పటిమను ఈ సందర్భంగా గుర్తుచేశారు. కొమురయ్య స్ఫూర్తిని గుండెలనిండా నింపుకుని పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం దొడ్డి కొమురయ్య విగ్రహానికి గొల్లకురుమ సంఘం నాయకులు, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు సయ్యద్ ఏజాజ్, మల్లేష్ యాదవ్, ఎనుగుల తిరుపతి, మక్కాల సత్యనారాయణ, మేకల హరినాథ్, దయ్యాల మల్లేష్, గోపాల్ ముదిరాజు, దండుగుల అశోక్, ఐలేష్, రాజయ్య, లింగం, కోత్మీర్ అశోక్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. బండారి తిరుపతి, కృష్ణదేవరాయ, అంజీ పాల్గొన్నారు.



దొడ్డి కొమురయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న గొల్లకురుమ సంఘం నాయకులు, బీఆర్‌ఎస్ నాయకులు



దొడ్డి కొమురయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీపీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి, కనకరాజు, దేవయ్య

వ్యక్తి అదృశ్యం

మూసాపేట: మూసాపేటలో ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మూసాపేట మిస్టే క్‌హిల్స్‌లో నివాసం ఉండే పి.రామచంద్రరెడ్డి (48) ఈనెల 28న ఇంట్లో నుంచి వెళ్లి మళ్లీ తిరిగి రాలేదు. చుట్టుపక్కల, తెలిసిన వారి ఇళ్లల్లో వెతికినా ఫలితం లేదు. దీంతో కుటుంబ సభ్యులు కూకట్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

PUBLIC NOTICE

The General Public is hereby informed that my client 1. Mrs. Nalla Sunitha W/o. Mr. Nalla Krishna Goud, Aged, 49, Occ: House Wife, R/o. H. No. 12-6-2/90, Vivek Nagar, Near Community Hall, Balaji Nagar, Kukatpally, Hyderabad-500072 is the owner of the, House No. 12-6-2/90 (Old No. 6-2/138), vide PTIN No. 1141201394, area 100.00 Sq. Yards or equivalent to 83.16 Sq. Mts., situated at Kukatpally Village & Mandal, under GHMC Moosapet Circle, Medchal-Malkajgiri District having acquired under a Regd. Gift deed Doc. bearing No. 6759/2023 (SRO Kukatpally) dated 30.08.2023. While shifting house at Kukatpally Balaji Nagar to Kukatpally Vivek Nagar on 10.10.2023 my clients have lost original sale deed link document bearing No. **352/2011** registered at SRO Kukatpally, dated 04.02.2011 executed by Mrs. Shekapuram Shakuntala in favor of Mr. Nalla Anjaiah Goud.
Therefore my client through this notice inform the general public at large that the link document shall not be used/Misused my purpose by anybody and it anybody doing so, the same will be at this own risk and if anybody is having any claim on the property may approach the under sign within (7) days from the publication.

V MAHENDER REDDY
ADVOCATE
R/o: Plot No. B-57, Phase-II, Allwyn Colony, Kukatpally
Hyderabad-500072
Ph: 9440538936